# క్రొత్త నిబంధనలో రాజ్యము మరియు నిబంధన

రెండవ పాఠము

## దేవుని రాజ్యము

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
సువర్తమానము ........ 1
  అర్థము ........ 2
  దేవుని రాజ్యము ........ 4
    దృఢమైన సార్వభౌమత్వము ........ 5
    ప్రత్యక్షపరచబడిన రాజ్యము ........ 6
  వృద్ధినొందుచున్న ప్రాముఖ్యత ........ 7
    ఇశ్రాయేలు యొక్క వైఫల్యాలు ........ 7
    ఇశ్రాయేలు యొక్క నిరీక్షణలు ........ 8
ఆగమనము ........ 11
  అంచనాలు ........ 11
  మూడు దశల విజయము ........ 16
    ఓటమి ........ 16
    విమోచన ........ 21
ముగింపు ........ 24



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# క్రొత్త నిబంధనలో రాజ్యము మరియు నిబంధన

రెండవ పాఠము

దేవుని రాజ్యము

## ఉపోద్ఘాతము

మీరు ఎప్పుడైనా ఒక సంక్లిష్టమైన కథను చదివినప్పుడు, ఆ కథలోని వివరాలన్నిటిలో దారితప్పిపోవడం సహజమే. కథలోని అనేక ప్రాముఖ్యమైన భాగములను గుర్తించి వాటిని పదే పదే ప్రస్తావిస్తూ ఉండడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చు. ప్రధానమైన విషయాలను మనస్సులో ఉంచుకొనుట ద్వారా, ఆ వివరాలు ఏ విధంగా ఒకదానితో మరొకటి కలిసి ఉంటాయో మనం చూడవచ్చు. అనేక విధాలుగా, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును అర్థం చేసుకునే విషయంలో కూడా ఇటువంటిదే జరుగుతుంది. మనము ఈ లేఖనాలను లోతుగా పరిశీలన చేయునప్పుడు, మన సొంత ఉద్దేశములను మరచిపోవునంతగా అనేక వివరాలను కనుగొంటాము. కాబట్టి, క్రొత్త నిబంధన గ్రంథములోని ప్రధాన అంశాలను గుర్తించి వాటిని పదే పదే ప్రస్తావించే విషయంలో మనం జాగ్రత్త వహించాలి.

క్రొత్త నిబంధనలో రాజ్యము మరియు నిబంధన అను మన పాఠ్యక్రమములో ఇది రెండవ పాఠము, దీనికి మనము "*దేవుని రాజ్యము*" అను పేరు పెట్టాము. ఈ పాఠంలో, క్రొత్త నిబంధనలో అత్యంత ప్రాముఖ్యమైన బోధనలలో ఒకదానిని మనం పరిశీలన చేద్దాము: దేవుని రాజ్యము.

మనము చూడబోవుచున్నట్లుగా, క్రొత్త నిబంధన గ్రంథములో దేవుని రాజ్యము అను అంశము చాలా ప్రాముఖ్యమైనది, సరిగా అర్థం చేసుకుంటే క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము *నిజముగా* రాజ్యమును గూర్చిన శాస్త్రమే. మరోమాటలో చెప్పాలంటే, క్రొత్త నిబంధన రచయితలు వ్రాసినదంతా, కొంతవరకు, దేవుని రాజ్యమును వివరించడానికి మరియు అభివృద్ధిచేయడానికి అంకితం చేయబడింది.

క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో దేవుని రాజ్యము యొక్క ప్రాముఖ్యతను రెండు కోణాలలో మనం పరిశీలన చేద్దాము. మొదటిగా, క్రొత్త నిబంధన రచయితలు రాజ్యము యొక్క సువర్తమానమును, లేదా సువార్తను ఏ విధముగా పిలిచారు అను విషయమును పరిశీలిద్దాము. మరియు రెండవదిగా, రాజ్య ఆగమనము వారు వ్రాసిన వాటినన్నిటినీ ఏ విధముగా ప్రభావితం చేసిందో పరిశీలిద్దాము. దేవుని రాజ్యము అను సిద్ధాంతము క్రొత్త నిబంధన యొక్క ప్రతి కోణమును ఉద్ఘాటిస్తుందని చూచుటకు ఈ రెండు అంశాలు మనకు సహాయపడతాయి. దేవుని రాజ్య సువర్తమానమును మొదటిగా పరిశీలిద్దాము.

## సువర్తమానము

క్రొత్త నిబంధనను ఎరిగిన ప్రతివారికిని దాని యొక్క వేదాంతశాస్త్రము సంక్లిష్టంగా ఉంటుందని తెలుసు. కాని ప్రతి యొక్కరు అర్థం చేసుకొని తమ జీవితాలలో అనువర్తించుకొనవలసిన ఒక క్రొత్త నిబంధన బోధన ఉందంటే, అది సువార్త అయ్యుండాలి. వాస్తవానికి, క్రీస్తు సువర్తమానమును మనం అర్థం చేసుకొనకపోతే, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము యొక్క ఏ కోణమునైనా అర్థం చేసుకొనే మన సామర్థ్యం



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు, మరియుఅనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

తీవ్రంగా పరిమితం చేయబడుతుందను విషయాన్ని మనం ఒప్పుకోవాలి. అయితే ఇది ఒక తీవ్రమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో సువార్త లేదా "సువర్తమానము" ఎందుకు కీలకమైయ్యింది? క్రొత్త నిబంధనలో కనిపించే అనేక సిద్ధాంతములలో ఒకటిగా కాకుండా ఇది ఎందుమినిత్తము స్పష్టముగా ఉన్నతమైనది? మనము చూడబోవుచున్నట్లుగా, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో సువార్త చాలా ప్రాముఖ్యమైనది, ఎందుకంటే దేవుని రాజ్యము పై విస్తృత బోధనతో దీనికి సంబంధం ఉంది. మరియు దేవుని రాజ్య సువర్తమానము యొక్క ఈ సిద్ధాంతము క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము యొక్క ప్రతి కోణమును రూపొందిస్తుంది.

రాజ్య సువర్తమానమును గూర్చి మూడు దశల్లో మనం పరిశీలిద్దాము. మొదటిగా, సువర్తమానము యొక్క అర్థమును చూద్దాము. రెండవదిగా, దేవుని రాజ్యము యొక్క ప్రాథమిక భావనను చూద్దాము. మరియు మూడవదిగా, బైబిలు చరిత్రలో ఈ అంశము యొక్క వృద్ధినొందుచున్న ప్రాముఖ్యతను చూద్దాము. దేవుని రాజ్య సువర్తమానము యొక్క అర్థముతో ఆరంభించుదము.

## అర్థము

> రాజ్య సువార్త అనగా రాజును, ప్రభువును గూర్చి మనకు ప్రకటించబడిన సువర్తమానము. ప్రత్యేకంగా, యేసును గూర్చిన క్రొత్త నిబంధన ప్రకటనలను మనం ఆలోచన చేసినప్పుడు, ఇది "రాజు వచ్చాడు" అనే ప్రకటనను తెలియజేస్తుంది. కాని "రాజు వచ్చాడు" అని మాత్రమే కాదుగాని, యేసు యొక్క ప్రభుత్వము, రాచరికము ప్రకటించబడింది, ఆయన మరణ పునరుత్థానములు ఆయన యొక్క రాచరికమును ధృవీకరించాయి అను విషయము ఆధారముగా ఇది ప్రకటించబడింది. కాబట్టి, సువర్తమానము అనునది *ఇప్పటికే జరిగిన* ఒక విషయమును గూర్చిన ప్రకటనగా కనిపిస్తుంది. మనము జీవించే విధానము మీద దీని ప్రభావం ఉంటుంది. కాని సువర్తమానము ఏమిటంటే యేసు వచ్చాడు; ఆయన మరణించుట వలన అద్భుతముగా మరణాన్ని ఓడించాడు … కాబట్టి, ఈ సువర్తమానము ఇప్పటికే సంభవించినట్లు దేవుడు మనకు ప్రకటిస్తున్నాడు. కాగా, సువర్తమానములో నిత్యత్వమునకు సంబంధించిన కొన్ని సూచకములు ఉన్నాయి అనుదానిలో నెరవేర్చబడవలసిన వాగ్దానములు ఇంకా కొన్ని ఉన్నాయి.
>
> — డా. రిచార్డ్ లింట్స్

లూకా 4:43లో, యేసు తన పరిచర్య ఉద్దేశమును ఈ విధంగా సంగ్రహించాడు:

> నేను దేవుని రాజ్య సువార్తను ప్రకటింపవలెను (లూకా 4:43).

"సువార్త" అను పదము లూకా 4:43లో ఒకసారి మాత్రమే కనిపించినప్పటికీ, సువార్త యొక్క భావన మాత్రం ఈ వచనములో రెండుసార్లు సూచించబడింది."సువార్త" అను పదము గ్రీకు నామవాచకమైన *యువాంగెలియోన్* నుండి వస్తుంది, ఈ పదము క్రొత్త నిబంధనలో సుమారు 76 సార్లు



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ఉపయోగించబడింది. *యువాంగెలియోన్* యొక్క శబ్ద ఉత్పత్తి దీనిని "మంచి ప్రకటన" లేదా "శుభ సందేశము" అని సూచిస్తుంది.

కాని గమనించండి, ఈ వచనములో యేసు కూడా "సువార్తను ప్రకటింపవలెను" అని చెప్పాడు. "ప్రకటింపవలెను" అని అనువదించబడిన గ్రీకు క్రియాపదము *యువాంగెలిజో*. ఈ పదము *యువాంగెలియోన్* వలెనే అదే గ్రీకు పదముల కుటుంబమునకు చెందినదైయున్నది, మరియు దీని అర్థం "సువార్తను ప్రకటించుట లేదా ప్రచురించుట." క్రొత్త నిబంధనలో ఇది దాదాపు 54 సార్లు కనిపిస్తుంది. ఈ పదముల యొక్క తరచుదనం క్రొత్త నిబంధన రచయితలకు ఈ అంశము ఎంత ప్రాముఖ్యమైయుండినదో తెలియజేస్తుంది.

నేడు చాలామంది సువార్తికులు సువర్తమానము లేదా సువార్తను, క్రీస్తులో రక్షణ పొందడానికి ఒక వ్యక్తి తీసుకొనవలసిన చర్యలకు వివరణగా పరిగణిస్తున్నారు. కాని ఇది యేసు మనస్సులో ఉన్న ఆలోచన కాదు. క్రీస్తు అనుచరులు ఎలా ఉండాలి అను విషయాన్ని ప్రకటించడానికి మనం ఎంత సిద్ధంగా ఉంటామో, లేఖనాలలోని సువార్త మరింత ముఖ్యమైన విషయమును తెలియజేస్తుంది అని ప్రకటించడానికి కూడా అంతే సిద్ధంగా ఉండాలి. మనము చూడబోవుచున్నట్లుగా, *సువార్త* అనునది ఒక వ్యక్తి లేదా ప్రజల యొక్క రక్షణను సూచించేదిగా ఉండుట కంటే, దేవుని రాజ్య విజయమును గూర్చిన సువార్తయైయున్నది.

దీనిని అర్థం చేసుకోవాలంటే, క్రొత్త నిబంధన రచయితలు "సువార్తను ప్రకటింపవలెను" అను వ్యక్తీకరణమును పాత నిబంధన యొక్క గ్రీకు అనువాదమైన సెప్టుజంట్ నుండి తీసుకున్నారు అని మనం గమనించాలి. మనము మునుపు ఉపయోగించిన *యువాంగెలిజో* అను క్రియాపదమునే సెప్టుజంట్ సుమారు 20 మార్లు ఉపయోగిస్తుంది. ఈ పదము హెబ్రీ క్రియాపదమైన *బసార్*ను అనువదిస్తుంది, దీని అర్థం "*సువార్త*ను తీసుకువచ్చుట లేదా ప్రకటించుట." కాని, ఈ పదాలు రాజులను మరియు రాజ్యాలను సూచించుటకు ఉపయోగించినప్పుడు, అవి *యుద్ధములో జయమును* ప్రకటించు సువార్తను తెలియజేస్తున్నాయని 1 సమూయేలు 31:9 మరియు 2 సమూయేలు 18:19 వంటి వాక్యభాగాలు సూచిస్తున్నాయి. ఈ పరిశీలన ప్రాముఖ్యమైనది ఎందుకంటే క్రొత్త నిబంధనలో "సువార్త" అనేది చాలాసార్లు దేవుని రాజ్యము యొక్క విజయముతో ముడిపడి ఉంది. సంగ్రహంగా చెప్పాలంటే, లూకా 4:43లో, యేసు ఈ విధముగా చెప్పాడు:

> నేను దేవుని రాజ్య సువార్తను ప్రకటింపవలెను (లూకా 4:43).

వాస్తవానికి ఈ వాక్యమును మనము ఈ విధంగా అనువదించవచ్చు:

> నేను దేవుని రాజ్యము [యొక్క విజయము]ను ప్రకటింపవలెను (లూకా 4:43).

క్రొత్త నిబంధన గ్రంథములో దేవుని రాజ్యము యొక్క విజయమును గూర్చి మాట్లాడినప్పుడు, ఇది చాలా ప్రత్యేకమైన విజయాన్ని సూచిస్తుంది, దీనిని మనము ఈ పాఠంలో తరువాత చూస్తాము. కాబట్టి, మొదటిగా ఇది వింతగా అనిపించిననూ, క్రొత్త నిబంధనలో సువార్త లేదా సువర్తమానము యొక్క ప్రాధమిక భావన దేవుని రాజ్యము *యొక్క [విజయము]*ను గూర్చిన సువార్త అయ్యున్నదని మనం గుర్తించాలి.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

రాజ్య సువార్త అనగా దేవుని రాజ్యము యొక్క విజయమును గూర్చిన సువార్త అని ఇప్పటివరకు మనం చూశాము గనుక, దేవుని రాజ్యము యొక్క ప్రాథమిక భావనను అన్వేషించడానికి ఇప్పుడు సిద్ధంగా ఉన్నాము.

## దేవుని రాజ్యము

క్రొత్త నిబంధనలో దేవుని రాజ్యము సువార్తతో కనీసం ఏడుసార్లు ముడిపడి ఉంది. మత్తయి 4:23; 9:35; మరియు 24:14; లూకా 4:43; 8:1; 16:16 మరియు అపొస్తలుల కార్యములు 8:12లో "దేవుని రాజ్య సువార్త" అను వ్యక్తీకరణమును స్వల్ప వ్యత్యాసాలతో మనం చూస్తాము. ఈ తరచుదనం సువార్తను — లేదా విజయ సందేశమును —దేవుని రాజ్యముతో అనుసంధానపరచుటలో గల ప్రాముఖ్యతను సూచిస్తుంది. కాని దీనిని అర్థం చేసుకోవాలంటే, యేసు మరియు ఆయన అనుచరులు దేవుని రాజ్యమును గూర్చి మాట్లాడినప్పుడు వారి ఉద్దేశం ఏమిటో మొదటిగా మనం అర్థం చేసుకోవాలి.

> దేవుని రాజ్యము అనగా దేవుని స్థలములో దేవుని ప్రజల మీద దేవుని పరిపాలన. దీనిని మనం ఆదికాండము 1 మరియు 2 అధ్యాయాలలో చూస్తాము, అక్కడ దేవుని ప్రజలైన ఆదాము హవ్వ దేవునితో అనుబంధం కలిగియున్నారు, దేవుడు పరిపాలకుడుగా ఉన్నాడు, మరియు వారు దేవుని స్థలమైన ఏదెను వనములో ఉన్నారు. తరువాత, పాపము ద్వారా, ఆ ప్రణాళిక తారుమారైయ్యింది, కాని దేవుడు మొదట అబ్రాహాము ద్వారా, తరువాత అబ్రాహాము వారసుల ద్వారా మరియు చివరిగా నిర్గమము తరువాత మోషే ద్వారా ఇశ్రాయేలు ప్రజల ద్వారా తన రాజ్యమును పునర్నిర్మించుకున్నాడు. దేవుని స్థలమైన కనాను దేశములో దేవుని ప్రజలైన ఇశ్రాయేలు మీద, ఇది దేవుని పరిపాలనయైయున్నది. అయితే క్రీస్తు రాకతో ఈ విషయం మరింత పూర్తిగా నెరవేరుటను, మరియు దేవుడు తాను నియమించిన తన రాజుగా క్రీస్తు ద్వారా పరిపాలించడాన్ని మనం చూస్తాము. మరియు దేవుని ప్రజలలో యూదులు, అన్యులు మరియు ప్రతి జనము, ప్రతి వంశము మరియు ఆయా భాషలు మాటలాడువారు ఉన్నారు, అయితే దేవుని స్థలము భౌగోళిక ప్రదేశము కాదుగాని నూతన యెరూషలేము, మన పరలోక గృహమైయున్నది ... కాబట్టి, ఒక ప్రత్యేకమైన భౌగోళిక ప్రదేశములో కాకుండా పరలోకములో, మన ఆత్మీయ గృహములో ప్రపంచములో నలుదిశలా ఉన్న ప్రతి జనము, ప్రతి వంశము మరియు ఆయా భాషలు మాట్లడువారి మీద క్రీస్తు పరిపాలన ద్వారా దేవుని రాజ్యము ఉనికిలో ఉందని క్రొత్త నిబంధనలో మనం చూస్తాము. అయితే, యేసు తిరిగివచ్చినప్పుడు దేవుని రాజ్యం ఎలా ఉంటుందో క్రొత్త నిబంధన మనకొక అవగాహన ఇస్తుంది, ఇప్పుడున్న రాజ్యము ప్రపంచంలో కొంత మర్మముగా ఉన్నప్పటికీ, క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు అది స్పష్టముగా కనిపిస్తుంది; ప్రతి నోరు యేసు క్రీస్తు ప్రభువని ఒప్పుకుంటుంది, ప్రతి మోకాలు ఆయన నామమున వంగుతుంది, మరియు నూతన యెరూషలేములో ఆయనను



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మీలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

**తండ్రిగా పిలిచేవారి మీదను మరియు ఆయనను ఎరిగిన వారి మీదను దేవుడు తన రాజైన క్రీస్తు ద్వారా పరిపూర్ణంగా పరిపాలన చేస్తాడు.**

— డా. కాన్స్టాన్టైన్ ఆర్. కాంప్బెల్

లేఖనము దేవుని రాజ్యమును రెండు ప్రధానమైన మార్గములలో సూచిస్తుంది. ఒకవైపు, సృష్టంతటి మీద దేవుని యొక్క దృఢమైన సార్వభౌమత్వమును లేదా ఆయన యొక్క మార్పులేని పాలనను దేవుని రాజ్యము సూచిస్తుంది. బయలుపరచబడుచున్న ఆయన రాజ్యమును మరియు మానవ చరిత్రలో దేవుడు తన రాజ్యమును ప్రత్యక్షపరచిన విధానమును కూడా ఇది సూచిస్తుంది. మొదటిగా ఆయన యొక్క దృఢమైన సార్వభౌమత్వమును చూద్దాము.

## దృఢమైన సార్వభౌమత్వము

1 దినవృత్తాంతములు 29:11 మరియు 1 తిమోతి 6:15 వంటి వాక్యభాగాలు సృష్టి అంతా దేవుని రాజ్యముగా ఉన్నదని మాట్లాడుతాయి ఎందుకంటే దేవుడు ఆయన చేసిన సమస్తమును పరిపాలించాడు మరియు నిత్యమూ పరిపాలిస్తాడు. దేవుని సార్వభౌమత్వము రెండు స్థాయిలలో జరుగుతుందని లేఖనములు సెలవిచ్చు విషయమును మనం దృష్టిలో ఉంచుకోవాలి: పరలోకములో మరియు భూమిమీద.

పరలోకముకు సంబంధించి, 1 రాజులు 8:27 వంటి చోట్ల లేఖనాలు దేవుని రాజత్వమును గూర్చి మాట్లాడుతున్నాయి. ఈ వచనములో, "ఆకాశము, మహాకాశము" [దేవునిని] పరిమితము చేయలేని సృష్టించబడిన ప్రదేశము అని సొలొమోను స్పష్టం చేశాడు. కాని దేవుడు అక్కడ ఉన్న ఆయన జీవుల యొద్దకు వచ్చి తననుతాను ప్రత్యక్షపరచుకుంటాడు.

యెషయా 6:1; 2 దినవృత్తాంతములు 18:18; యోబు 1:6; కీర్తనలు 82:1; మరియు దానియేలు 7:9-10 వంటి వాక్యభాగాలు; అదే విధంగా లూకా 22:30; ప్రకటన 4-6 వంటి క్రొత్త నిబంధన వాక్యభాగాలు ఆకాశమును అన్ని విధాల కార్యక్రమాలు జరిగే దృశ్యమైన ప్రపంచముకు పైన ఉన్న దేవుని రాజభవనముగా సూచిస్తున్నాయి. దేవుడు ఆకాశములో సింహాసనాసీనుడై ఉండగా, ఆయన నివేదనలను అంగీకరిస్తాడు, ప్రార్థనలను వింటాడు, ఉద్దేశపుర్వకముగా ప్రణాళికలు వేస్తాడు మరియు రాజాజ్ఞలను జారీచేస్తాడు. ఆయన ఆదేశాలను భూమిమీద జారీచేయడానికి ఆత్మీయ జీవులను నిర్దేశిస్తాడు. ఒక సందర్భములో, ఆయన ప్రత్యేకముగా ఏర్పాటుచేసుకొనిన బిడ్డలకు దర్శనముల ద్వారా తన రాజభవనమును చూసే ప్రవేశం కలిగిస్తాడు, మరియు ఆయన సేవకు వారిని నియమిస్తాడు. ఆయన యొక్క పరలోక ఆస్థానములో అపరాధమును మరియు నిర్దోషత్వమును ప్రకటిస్తాడు, మరియు ఆయన యొక్క న్యాయము, కనికరము చొప్పున ఆత్మీయ జీవులకు, వ్యక్తిగత మానవులకు మరియు రాజ్యాలకు శిక్షను అమలు చేస్తాడు. కాని దేవుని యొక్క పరలోక సంబంధమైన కార్యాలు కేవలం ఆయన పరలోక రాజ్యమును మాత్రమే నిర్దేశకం చేయవు. ఆయన సృష్టి యొక్క క్రింది భాగములో కూడా ఆయన సార్వభౌముడుగా ఉన్నాడు — భూమిమీద.

దేవుని రాజ్యమును పరలోకము మరియు భూమిమీద దేవుని యొక్క దృఢమైన సార్వభౌమత్వముగా లేఖనాలు మాట్లాడుతున్నప్పటికీ, యేసు మరియు క్రొత్త నిబంధన రచయితలు

భూమిమీద దేవుని రాజ్యమును గూర్చి మాట్లాడినప్పుడు, దేవుని యొక్క ప్రత్యక్షపరచబడిన రాజ్యము అని మనం పిలుచుచున్న వాటిని వారు తమ మనస్సులో కలిగియున్నారు. మరియు మానవ చరిత్ర ద్వారా దేవుడు తన రాజ్యమును ఏ విధముగా ప్రత్యక్షపరచాడో ఈ భూసంబంధమైన రాజ్యములో మనం చూస్తాము.

## ప్రత్యక్షపరచబడిన రాజ్యము

ఇప్పుడు, ఇంతకు ముందు మనము చూచినట్లుగా, దేవుడు తన సృష్టిపట్ల పరిపూర్ణ నియంత్రణ కలిగియున్నాడు మరియు ఎల్లప్పుడు కలిగియుంటాడు. కాని ప్రత్యక్షపరచబడిన దేవుని రాజ్యము చరిత్రయందంతటా సృష్టిమీద దేవుడు తన సార్వభౌమత్వమును వెల్లడించే, ప్రత్యక్షపరచే లేదా ప్రదర్శించే ఒక నిర్దిష్ట మార్గాన్ని సూచిస్తుంది. కాబట్టి, దేవుడు పరలోకములో తన రాజత్వమును ఏ విధముగా ప్రత్యక్షపరచాడో లేఖనము ధృవీకరించుచుండగా, దేవుడు తన రాజత్వమును భూమిమీద ఏ విధముగా ప్రత్యక్షపరచాడో వివరించుటకు బైబిలు రచయితలు ఎక్కువ ఆసక్తి చూపారు.

ఆరంభములో, దేవుడు తన రాజత్వమును ఏదెను తోటలో ప్రత్యక్షంగా చూపించాడు. ఆ పవిత్రమైన తోటలో మొదటి మానవులను ఉంచాడు మరియు దృశ్యమైన ఆయన రాజ్యమును ప్రపంచమంతటా వ్యాపించడానికి వారిని నియమించాడు. వారు దేవుని యొక్క రాజరిక మరియు యాజకత్వ స్వరూపులుగా భూమిని నింపించి దానిని లోపరచుకోవాలి. అయితే సాతానుడు ఆదాము మరియు హవ్వలను రాజ్యానికి పెద్ద ఆటంకముగా ఉండునట్లు ప్రేరేపించాడు. తత్ఫలితంగా, దేవుడు ఆయన సృష్టిని శపించి మానవుల బాధ్యతను మరింత కష్టతరం చేశాడు. మానవాళిని రెండు ప్రత్యర్థి వర్గాలుగా విభాగించాడు: దేవునిని సేవించువారు మరియు సాతానుతో కలసి దేవునికి విరుద్ధంగా తిరుగుబాటు చేయువారు.

ఈ శతృత్వం బైబిలు చరిత్రయంతటా అనేక రూపాలను సంతరించుకుంది మరియు దేవుని రాజ్యానికి అనేక సవాళ్లను కలిగించింది. కాని చివరికి దేవుడు తనను వ్యతిరేకించిన వారందరిమీద విజయం పొందుతాడని లేఖనాలు పదే పదే సూచిస్తున్నాయి. ఆయన స్వరూపము భూమిని నింపి దానిని లోపరచుకొనుటలో ఫలవంతమౌతుంది, మరియు దేవుని రాజ్యము యొక్క అద్భుతాలు ప్రతిచోట ప్రత్యక్షపరచబడతాయి. ఆ సమయములో, తిరుగుబాటుచేయువారిమీద దేవుని యొక్క విజయము బహు గొప్పదిగా ఉంటుంది గనుక ప్రతి సృష్టము ఆయనను సృష్టికి రాజుగా గుర్తిస్తుంది. ఫిలిప్పీయులకు 2:10-11లో అపొస్తలుడైన పౌలు వివరించినట్లుగా:

> భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ. 2:10-11).

చరిత్ర లక్ష్యమును గూర్చిన ఈ అద్భుతకరమైన దృశ్యము యేసు మరియు ఆయన అనుచరులు “దేవుని రాజ్య సువార్త’గా ప్రకటించిన విజయమును గూర్చినదై యున్నది.

సువార్త మరియు దేవుని రాజ్యము రెండింటినీ చూచుట ద్వారా ఇప్పటివరకు మనము రాజ్య సువార్త యొక్క ప్రాథమిక భావనను రూపొందించాము, గనుక ఇప్పుడు దేవుని రాజ్య విజయమును గూర్చిన ప్రకటన యొక్క వృద్ధినొందుచున్న ప్రాముఖ్యతను చూద్దాము.

## వృద్ధినొందుచున్న ప్రాముఖ్యత

రాజ్య విజయమును గూర్చిన సువార్త క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో పూర్తిగా అల్లిక చేయబడింది గనుక క్రొత్త నిబంధన గ్రంథములో ఇది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కనిపిస్తుంది. క్రొత్త నిబంధన వ్రాయబడిననాటికి, దేవుని రాజ్యము విజయం సాధించాలనే నిరీక్షణ చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది కావున ఇది క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము యొక్క ప్రతి కోణములోకి చొచ్చుకుపోయింది.

క్రొత్త నిబంధనలో దేవుని రాజ్యము యొక్క వృద్ధినొందుచున్న ప్రాముఖ్యతను తెలుసుకోడానికి అనేక మార్గాలు ఉన్నాయి, కాని మన ఉద్దేశాల కొరకు కేవలము రెండింటిని మాత్రమే చూద్దాము. మొదటిగా, క్రొత్త నిబంధన కాలము వరకు ఇశ్రాయేలీయుల యొక్క వైఫల్యాలను పరిశీలన చేద్దాము. మరియు రెండవదిగా, క్రీస్తు రాకకు ముందు రాజ్యము కొరకైన ఇశ్రాయేలు యొక్క నిరీక్షణలను పరిశీలన చేద్దాము. ఇశ్రాయేలు యొక్క వైఫల్యాలను మొదటిగా పరిశీలిద్దాము.

### ఇశ్రాయేలు యొక్క వైఫల్యాలు

పాపము వలన సృష్టి మరియు మానవాళి శపింపబడగా, ఆరంభములో ఆదాము హవ్వలకు ఇవ్వబడిన రాజాజ్ఞను నెరవేర్చడానికి దేవుడు అబ్రాహామును మరియు ఆయన వారసులను ఎన్నుకున్నాడు. అబ్రాహాము కుటుంబమును వృద్ధి చేస్తానని వాగ్దానం చేశాడు. మరియు దేవుని ఆశీర్వాదములను ప్రపంచమంతటా వ్యాపింపజేయుటకు ఆరంభ బిందువుగా వాగ్దాన దేశమును అబ్రాహాము వారసులకు ఆయన అనుగ్రహించాడు. మోషే మరియు యెహోషువ కాలములో, దేవుడు ఇశ్రాయేలీయులకు కనానీయుల మీద మరియు కనానీయులు సేవించే సాతాను ఆత్మల మీద విజయము ఇచ్చుట ద్వారా వారి అధికారాలను మరియు బాధ్యతలను కొనసాగించాడు. తరువాత, దావీదు, సొలొమోను, ఇశ్రాయేలు మరియు యూదా రాజులు కొందరు దేవుని రాజ్యమును ఇతర దేశాలలో వ్యాపింపజేయుటలో విజయం సాధించారు. వాస్తవానికి, సొలొమోను పాలనలో, ఇశ్రాయేలు ప్రపంచములోని అత్యంత అద్భుతమైన సామ్రాజ్యాలలో ఒకటిగా ఉండినది.

ఈ అధికారాలు ఉన్నప్పటికీ, ప్రతి తరములోని అబ్రాహాము వారసులు ఒక విధంగా లేదా మరొక విధంగా దేవునిలో తప్పిపోయారు. కాని దేవుడు సహనము చూపించి వారు పాపములు చేసినప్పటికీ వారిని ముందుకు నడిపించాడు. విచారకరంగా, ఒకసారి దేవుని ప్రజలు రాజ వంశముగా రాజనగరంలో దేవాలయము కలిగిన సొంత రాజ్యంగా ఏర్పడిన తరువాత, ఇశ్రాయేలు యొక్క వైఫల్యాలు చాలా ఘోరమయ్యాయి గనుక దేవుడు వారికి వ్యతిరేకముగా తీర్పునిచ్చాడు. యుద్ధములో ఇశ్రాయేలు మీద విజయం పొందదానికి చెడ్డ సామ్రాజ్యాలైన అష్షూరుకు మరియు బబులోనుకు ఆయన పిలుపునిచ్చాడు. ఈ తీవ్రమైన ఓటముల వలన చివరికి దావీదు కుటుంబం రాజ్యము నుండి తొలగించబడింది, దేవాలయము సమూలంగా నాశనము చేయబడింది, యెరూషలేము నాశనము చేయబడింది మరియు



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

అనేకమంది ఇశ్రాయేలీయులు చెరగొనిపోబడ్డారు. వాగ్దాన దేశము శిథిలావస్తకు చేరుకుంది. మరియు పాత నిబంధన యొక్క ముగింపులో, దేవుని రాజ్య నెరవేర్పులన్నీ మాయమైపోయినట్లుగా కనిపించాయి. క్రొత్త నిబంధన కాలానికి, ఇశ్రాయేలులో దేవుని రాజ్యము అన్యదేశాల దౌర్జన్యమును బట్టి మరియు 500 సంవత్సరాలకు మించి వారు సేవించుచున్న సాతాను దేవతలను బట్టి బాధించబడింది.

దురదృష్టవశాత్తూ, ఇప్పటివరకు ఆధునిక క్రైస్తవులనేకులు ఇటువంటి అనుభవాలను గూర్చి అవగాహన లేకుండా ఉన్నారు గనుక, పాత నిబంధనలో దేవుని రాజ్యము యొక్క ఓటమి క్రొత్త నిబంధన యొక్క వేదాంతశాస్త్రముపై ఎంత ప్రభావం చూపిందో తెలియకుండా ఉన్నారు. కాని, ఇశ్రాయేలును అన్యదేశాలు చెరగొనిపోయిన విషయం మాత్రం మొదటి శాతబ్దములోని యూదుల మనస్సులలో మరియు యేసు అనుచరుల మనస్సులలో నాటుకుపోయింది. చెర అనేది దేవుని దృశ్యమైన రాజ్యముకు ముగింపుగా ఉందా? దేవుని రాజ్యమును గూర్చి ఆశాజనకమైన సువార్త ఏదైనా ఉందా? అని మొదటి శతాబ్దపు యూదులు ఆశ్చర్యపోయారు. దేవుని రాజ్యము ముగించబడలేదు అని ఉద్ఘాటించడానికి ఈ పరిస్థితి క్రొత్త నిబంధన రచయితలను బలవంతం చేసింది. సమస్తము కోల్పోలేదు. చెర ముగుస్తుంది అను సువార్తను నజరేయుడైన యేసు ప్రకటించాడు. మరియు ఇశ్రాయేలు యొక్క వైఫల్యాలు ఉన్నప్పటికీ, దేవుని యొక్క విజయవంతమైన రాజ్యము క్రీస్తులో ప్రపంచమంతటా స్థాపించబడుతుంది.

ఇశ్రాయేలు యొక్క వైఫల్యాల ద్వారా రాజ్యము యొక్క వృద్ధిచెందుచున్న ప్రాముఖ్యతను ఇప్పటివరకు మనము చూశాము గనుక, చెర తరువాత దేవుని రాజ్యము కొరకైన ఇశ్రాయేలు యొక్క నిరీక్షణలను చూచుటకు ఇప్పుడు సిద్ధముగా ఉన్నాము.

## ఇశ్రాయేలు యొక్క నిరీక్షణలు

పాత నిబంధనలో, ఇశ్రాయేలు యొక్క అవిశ్వాసము వలన వారు ఓటమి పాలై చెరలోకి వెళ్లారని దేవుడు ఆయన ప్రవక్తల ద్వారా మాట్లాడాడు. కాని, ఆయన దయలో, చెరలో ఉన్నవారు గొప్ప విజయము పొందాలనే నిరీక్షణతో పశ్చాత్తాపం పొందునట్లు వారిని పిలువడానికి కూడా ఆయన ప్రవక్తలను ప్రేరేపించాడు. ఈ ప్రవచనాలు సంక్లిష్టమైనవి, కాని సాధారణ మాటల్లో చెప్పాలంటే, దేవుడు తన శత్రువులను ఓడించి తన ప్రజలను విమోచించి మహిమకరమైన ప్రపంచవ్యాప్త రాజ్య ఆశీర్వాదములలోనికి వారిని నడిపించే సమయము కొరకు ఇశ్రాయేలు నిరీక్షణ కలిగియుండినది.

ఈ నిరీక్షణలను పాత నిబంధన ప్రవచనములో అనేకచోట్ల మనం చూడవచ్చు, కాని సమయమును దృష్టిలో ఉంచుకొని, యెషయా 52లోని సుప్రసిద్ధ ప్రవచనం నుండి కేవలము రెండు వచనములను పరిశీలిద్దాము. మొదటిగా, యెషయా 52:7లో మనము ఇలా చదువుతాము:

> సువార్త ప్రకటించుచు సమాధానము చాటించుచు సువర్తమానము ప్రకటించుచు రక్షణ సమాచారము ప్రచురించువాని పాదములు, "నీ దేవుడు ఏలుచున్నాడని" సీయోనుతో చెప్పుచున్న వాని పాదములు పర్వతములమీద ఎంతో సుందరములై యున్నవి (యెషయా 52:7).

ఇది స్పష్టముగా దేవుని రాజ్య విజయమును గూర్చిన సువార్తమానముగా ఉంది గనుక ఈ వచనము మనకు ప్రాముఖ్యమైనదిగా ఉంది. ఇది యెషయా 40:9తో సమాంతరంగా ఉంటుంది, అక్కడ యెషయా ఇటువంటి ప్రకటననే చేస్తున్నాడు. ఇశ్రాయేలు చెర ముగిసిన తరువాత దేవుని యొక్క

అపూర్వమైన విజయమును “సువర్తమానము” సూచిస్తుందని ఈ రెండు వాక్యభాగముల యొక్క విస్తృత నేపథ్యములు తెలియజేస్తున్నాయి. ఈ ఆశాజనకమైన అంచనాలు మొదటి శతాబ్దములో అధికశాతం యూదుల యొక్క వేదాంత విశ్లేషణలలో విస్తరించాయి. మరియు నిరాశ్చర్యంగా, అవి క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో కూడా వ్యాపించియున్నాయి.

> పాత నిబంధన కథానాలన్నిటిలో చెర అను అంశము ఎక్కువగా కనిపిస్తుంది. ఇది ఏదెను వనములో ఆదాము హవ్వలతో ఆరంభమౌతుంది మరియు అదే, ఇశ్రాయేలు చరిత్రలో పునశ్చరణ చేయబడింది. కాబట్టి, పాత నిబంధన కథనాలలో విస్తృతంగా ఉన్న ఈ విధమైన నిరుత్సాహ సంఘటనలు, సహజంగా చెరకు మించిన నిరీక్షణ కొరకు పిలుపునిస్తాయి. కాబట్టి, దేవుడు తన ప్రజలను పునరుద్ధరిస్తాడని చెప్పే సమీప-కాలపు ప్రవచనాలు చాలా ఉన్నాయి, ప్రత్యేకంగా యెషయా గ్రంథములో ఉన్నాయి, అయితే దానిని మీరు తిరిగి సృష్టి కథనముతో ముడివేస్తే, ఆరంభంలో లేదా కొంతకాలం తరువాత జరిగిన ఆ ప్రాథమిక నష్టానికి భూమిని తిరిగి ఇస్తే చాలదు అని మీకు అర్థమౌతుంది ... కాబట్టి, ప్రత్యేకమైన రాజు చేతిలో ఇశ్రాయేలు యొక్క సమీప-కాల విమోచన కొరకు అంతేకాక దేవుని ప్రజల ప్రతినిధియైన చివరి రాజు ద్వారా కూడా విమోచన కొరకు ఆశించుట పాత నిబంధన ప్రవక్తలలో సహజంగా కనిపిస్తుంది.
>
> — డా. సీన్ మెక్ డోనో

యెషయా 52:7ను దగ్గరగా పరిశీలిస్తే దేవుని రాజ్య విజయము కొరకు ఇశ్రాయేలు యొక్క నిరీక్షణలకు సంబంధించిన నాలుగు లక్షణాలను ఇవి నొక్కి చెబుతాయి.

మొదటిగా, సందేశకులు సీయోనుకు “సువర్తమానము ప్రకటించుచు” “రక్షణ సమాచారము ప్రచురించువారు”గా ఉన్నారని యెషయా చెప్పాడు. ఈ రెండు పదసమూహాలు హెబ్రీ క్రియాపదమైన *బసర్* ను అనువదిస్తున్నాయి, దీనిని సెప్టుజంట్ *యువాంగెలిజో* అని అనువదిస్తుంది. మునుపు మనం చూచినట్లుగా, క్రీస్తులో దేవుని రాజ్యము యొక్క విజయమును గూర్చిన సువర్తమానమును సూచించుటకు క్రొత్త నిబంధనలో ఇదే పదము ఉపయోగించబడింది.

రెండవదిగా, యెషయా 52:7 రోమా 10:15లో ఉల్లేఖించబడుట మనం చూస్తాము. ఇక్కడ, ఇశ్రాయేలు యొక్క చెర ముగింపులో సువర్తమానము ప్రకటించు సందేశకులను గూర్చిన యెషయా ప్రవచనము క్రైస్తవ బోధనలో నెరవేర్చబడిందని పౌలు సూచించాడు.

మూడవదిగా, సువర్తమానము అనగా “సమాధానము” మరియు “రక్షణ”ను గూర్చిన ప్రకటన అని యెషయా తెలియజేశాడు. పౌలు, ఎఫెసీయులకు 6:15లో, క్రైస్తవ “సమాధాన సువార్త”ను గూర్చి చెప్పాడు మరియు ఎఫెసీయులకు 1:13లో “రక్షణ సువార్త”ను గూర్చి చెప్పాడు.

మరియు నాల్గవదిగా, “నీ దేవుడు ఏలుచున్నాడు” అని చెప్పబడినప్పుడు ఈ వచనములోని చివరి వరుస సువర్తమానమును సంగ్రహిస్తుంది. ఈ సందేశము సువార్తకు ప్రాథమిక ఆధారంగా ఉంది గనుక యేసు మరియు క్రొత్త నిబంధన రచయితలు పదే పదే “దేవుని రాజ్య సువార్తను” — లేదా “దేవుని యొక్క”—యేలుబడిని సూచించారు.

యెషయా 52:7లో యెషయా రాబోవుచున్న ఇశ్రాయేలు నిరీక్షణలను ఏ విధముగా ప్రవచించాడో ఇప్పటివరకు మనం చూశాము గనుక, అదే అధ్యాయములోని వచనము 10ను ఇప్పుడు చూద్దాము. ఇక్కడ, ఇశ్రాయేలు చూడాలని ఆశించిన విజయము యొక్క రెండు వైపులను యెషయా ప్రవచించాడు. మొదటిగా, దేవుని శత్రువుల యొక్క ఓటమి కొరకు ఆయన ఎదురుచూశాడు.

యెషయా 52:10లోని మొదటి భాగము దేవుని శత్రువుల యొక్క ఓటమిని గూర్చి స్పష్టంగా చెబుతుంది, అక్కడ యెషయా ఇలా చెప్పాడు:

> సమస్త జనముల కన్నులయెదుట యెహోవా తన పరిశుద్ధ బాహువును బయలుపరచియున్నాడు (యెషయా 52:10).

దేవుడు “తన పరిశుద్ధ బాహువును బయలుపరచియున్నాడు” అనగా తన శత్రువులను ఓడించుటకు యుద్ధములో తన బలమైన హస్తము ఉంచాడని అర్థం.

వాస్తవానికి, పాత నిబంధన పరిజ్ఞానం కలిగిన ప్రతిఒక్కరికీ దేవుడు అనేకమార్లు శత్రువులను ఓడించాడని తెలుసు. కాబట్టి, దేవుని విజయమును గూర్చిన ఈ ప్రవచనం ఎందుకు ప్రత్యేకమైనదిగా ఉంది? ఈ వచనములో, “సమస్త జనముల కన్నులయెదుట” దేవుడు తన శత్రువులను ఓడిస్తాడని యెషయా తెలియజేశాడు. మరొకమాటలో చెప్పాలంటే, ఇశ్రాయేలు యొక్క చెర తరువాత, *ప్రతిచోట* ఉన్న తన శత్రువులందరినీ దేవుడు *సంపూర్ణంగా* నాశనం చేస్తాడని యెషయా చెప్పాడు. ఆయన వారిని బలహీనపరుస్తాడు, భూమిమీద నుండి తొలగించి వారిని నిత్యతీర్పులోకి పంపుతాడు.

రెండవదిగా, యెషయా 52:10లోని చివరి భాగము దేవుని విజయము దేవుని ప్రజలకు విమోచన కలిగించి తన రాజ్య ఆశీర్వాదములకు పాత్రులను చేస్తుందని కూడా చెబుతుంది. యెషయా 52:10లోని ఈ భాగమును వినండి:

> భూదిగంత నివాసులందరు మన దేవుని రక్షణ చూచెదరు (యెషయా 52:10).

పాత నిబంధన గ్రంథములో దేవుడు తన ప్రజలను పదే పదే విడిపించాడని మనకు తెలుసు. కాని ఇక్కడ యెషయా ప్రవచించిన విమోచనలో, *“భూదిగంత నివాసులందరు”* దానిని చూస్తారు. దేవుని శత్రువుల యొక్క ఓటమి సార్వత్రికంగా ఎలా ఉంటుందో, అలాగే ఆయన విమోచన కూడా ప్రపంచవ్యాప్తంగా మరియు అంతిమంగా ఉంటుంది. చివరిలో, దేవుడు తన ప్రజలను ఆనందం, ప్రేమ, నీతి, సమాధానం, శ్రేయస్సుతో కూడిన తన రాజ్యములోకి చేర్చుతాడు మరియు వారు ఆయన యొక్క మహిమగల ఉనికిలో అంతులేని ఆనందం పొందుకుంటారు.

దేవుని విజయమును గూర్చిన ఈ రెండు విషయాలను తరువాత పాఠంలో మరింత విపులంగా పరిశీలిద్దాము, కాని ఈ వచనాలు ఉదహరిస్తున్నట్లుగా, రాబోవు రాజ్యమును గూర్చిన ప్రవచనాలు పాత నిబంధన అంతటా కనిపిస్తాయి.

దురదృష్టవశాత్తూ, 2,000 సంవత్సరాలకు పైబడి, సాంప్రదాయ క్రైస్తవ వేదాంతశాస్త్రము క్రొత్త నిబంధనలో రాజ్యము యొక్క ప్రాముఖ్యతను మర్మముగా ఉంచింది. సంఘ చరిత్రలో వేర్వేరు సమయాల్లో, క్రైస్తవులు వివిధ సమస్యలకు ప్రతిస్పందనగా వివిధ వేదాంత దృక్పథాలను సరిగా నొక్కి చెప్పారు. కాని క్రొత్త నిబంధన వ్రాయబడినప్పుడు, దేవుని రాజ్యము యొక్క ఓటమి క్రీస్తు అనుచరుల



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

మీద భారీగా ఉందన్న విషయం మనం ఎల్లప్పుడు జ్ఞాపకం చేసుకోవాలి. దేవుని రాజ్యము యేసులో అపూర్వమైన విజయాన్ని పొందుతుందనే నమ్మకము తప్ప మరేదియు వారికి ముఖ్యమైనదిగా లేదు. మరియు ఈ కారణమును బట్టి, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము దేవుని రాజ్య సువార్త యొక్క పరిధిలోనే ఉంచబడింది.

దేవుని రాజ్యమును గూర్చిన ఈ పాఠంలో ఇప్పటివరకు మనము, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో రాజ్య సువార్త అను ప్రాముఖ్యమైన అంశమును పరిచయం చేశాము. ఇప్పుడు, మన రెండవ ప్రధాన అంశమును చూద్దాము: రాజ్య ఆగమనము క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును ఏ విధముగా రూపొందించింది.

## ఆగమనము

కొన్ని కార్యాలు జరుగబోతున్నవి అని నమ్మిన అనుభవాలు మనలో అనేకమందికి ఉన్నాయి. కాని కాలము సమీపించినప్పుడు, అక్కడ వాస్తవంగా జరిగినది మనం ఊహించిన దానికంటే భిన్నంగా ఉంటుంది. అనేక విధాలుగా క్రొత్త నిబంధన రచయితల్లో కూడా ఇదే వాస్తవమై ఉంది. మొదటి శతాబ్దములో నివసిస్తున్న యూదులు అనేకులు దేవుని రాజ్య విజయము ఏ విధముగా రాబోతుంది అనే విషయముపై గట్టి అంచనాలను కలిగియున్నారు. కాని వారు ఊహించిన రీతిగా అది రాలేదు అని యేసు యొక్క ఆరంభ అనుచరులు నిదానంగా తెలుసుకున్నారు. కాబట్టి, వివిధ మార్గాలలో, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము రాజ్యము యొక్క విజయము ఏ విధముగా రాబోతుందో వివరించడానికి అంకితం చేయబడింది.

రాజ్య ఆగమనము క్రొత్త నిబంధన వేదాంతశాత్రమును ఏ విధముగా ప్రభావితము చేసిందో అర్థం చేసుకొనుటకు, మొదటిగా దేవుని రాజ్య ఆగమనమును గూర్చిన అంచనాలను చూద్దాము. తరువాత రాజ్యము యొక్క మూడు దశల విజయముగా పిలువబడే క్రొత్త నిబంధన దృక్పథాలను పరిశీలిద్దాము. రాజ్య ఆగమనమును గూర్చిన అంచనాలను మొదటిగా చూద్దాము.

### అంచనాలు

క్రీ.శ. మొదటి శతాబ్దములో యూదులందరు, తమ పూర్వీకుల విశ్వాసముకు తక్కువ నిబద్ధత ఉన్నవారితో సహా, అందరూ దేవుని విజయవంతమైన రాజ్యము రావాలని ఆశించారు. దేవుడు తమ శత్రువులను ఓడించి తన ప్రజలను తన రాజ్య ఆశీర్వాదములోకి నడిపిస్తాడని వారు ఆశించారు. యేసు అనుచరుల విషయములో కూడా ఇదే వాస్తవమైయున్నది. అయితే దేవుని విజయవంతమైన రాజ్యము ఏ విధముగా వస్తుందో అను విషయములో మాత్రం కొంత వ్యత్యాసం ఉంది.

ఒకవైపు, రబ్బీలు మరియు ఇతర ఇశ్రాయేలు నాయకులు రాబోవు దేవుని రాజ్యము యొక్క తుది విజయమును గూర్చి బోధించినప్పుడు, వారు “అంత్యదినములు” మరియు “ప్రభువు దినము” అను పాత నిబంధన పదాలను సూచించారు. అయితే వారు చరిత్ర యొక్క రెండు గొప్ప యుగాలను

గూర్చి కూడా మాట్లాడారు. రబ్బీలు తరచు పాపము, బాధ మరియు మరణం అను ప్రస్తుత యుగమును "ఈ యుగము" —హెబ్రీలో *ఓలం హజెహ్* అని పిలుస్తారు —మరియు చెర తరువాత వచ్చే నీతి, ప్రేమ, ఆనందం, మరియు సమాధానం అను యుగమును "రాబోయే యుగము" - హెబ్రీలో *ఓలం హబ* అని పిలుస్తారు.

"ఈ యుగము" వాగ్దాన దేశము నుండి ఇశ్రాయేలు బహిష్కరించబడుటలో కనిష్ట స్థాయికి దిగజారుతుంది వారు బోధించారు. నిజానికి, దేవుడు ఈ యుగంలో సార్వభౌమాధికారి, మరియు అప్పుడప్పుడు ఆయన తన రాజత్వమును గొప్ప మార్గాలలో వెల్లడిచేస్తు లేదా బయలుపరుస్తు ఉండేవాడు. అయితే క్రీ.శ. మొదటి శతాబ్దము నాటికి, దేవుని ప్రజలు బాధించబడ్డారు మరియు వందల సంవత్సరాలుగా దేవుని రాజ్య ఆశీర్వాదములను పొందుకోలేకపోయారు. "రాబోవు యుగములో" దేవుని శత్రువులు పరిపూర్ణంగా ఓడించబడి ఈ భూలోకము నుండి తొలగించబడతారు మరియు దేవుని ప్రజలు విమోచించబడి దేవుని ప్రపంచవ్యాప్త రాజ్యము యొక్క అపరిమితమైన ఆశీర్వాదములను శాశ్వతంగా పొందుకుంటారు అను నిరీక్షణ విస్తృతంగా ఉండినది.

> బైబిలు సంబంధమైన సాహిత్యములో మరియు బైబిలును గూర్చిన చర్చలో, మనము కొన్నిసార్లు "ఈ యుగము" మరియు "రాబోవు యుగము" అను పదాలను కనుగొంటాము లేదా చూస్తాము. ఈ పదాల యొక్క అర్థము ఏమిటో క్రింద ఇవ్వబడింది: "ఈ యుగము" పతనమైన యుగము మొదలుకొని మానవులు నివాసము చేస్తున్న యుగము, కాలము మరియు శకమును సూచిస్తుంది. ఇది పతనమైన ప్రపంచములో జీవించుటయైయుంది. "రాబోవు యుగము," పాత నిబంధన ప్రవక్తలు ఊహించినట్లుగా, దేవుడు పరలోకమును ఏదో ఒక కోణంలో పునర్నిర్మించే సమయము; అక్కడ క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి ఉంటాయి, మరియు మానవుని యొక్క కఠినమైన హృదయము తొలగించబడుతుంది మరియు అందరు కూడా పరిపూర్ణంగా దేవుని చిత్తాన్ని అనుసరిస్తారు, జరిగిస్తారు. మానవుల మధ్య హింస ఉండదు; జంతువుల మధ్య కూడా ఎటువంటి హింస ఉండదు.
>
> — డా. ఎక్హార్డ్ జె. స్కాబెల్

మొదటి శతాబ్దములో, చరిత్ర "ఈ యుగము" నుండి "రాబోవు యుగము"కు మారే ముందు ఏమి జరుగుతుంది అనే విషయము మీద అనేక యూదుల తెగలవారు వివిధ దృక్పథాలు కలిగియుండిరి. అయితే ఈ ఓటమి యుగము నుండి దేవుని విజయవంతమైన రాజ్య యుగములోకి మార్పు ఒక విధ్వంశకరమైన యుద్ధము ద్వారా జరుగుతుందని అనేక పార్టీలు అంగీకరించాయి. దావీదు సింహాసన వారసుడైన మెస్సీయ పరలోక దూతలకు మరియు దేవునికి నమ్మకముగా ఉన్న ప్రజలకు దేవుని యొక్క మానవ మరియు ఆత్మీయ విరోధుల మీద జయము అనుగ్రహిస్తాడని వారు నమ్మారు.

దేవుడు మానవ విరోధులను మాత్రమే కాకుండా ఆత్మీయ విరోధులను కూడా ఓడించును అనే నమ్మకానికి పాత నిబంధన గ్రంథాలు మద్దతిచ్చాయి. ఉదాహరణకు, నిర్గమకాండము 12:12లో ఐగుప్తీయులను మాత్రమే కాకుండా ఐగుప్తు దేవతలను కూడా ఓడించినట్లు దేవుడు మట్లాడాడు. 1

సమూయేలు 5:1-12లో దేవుడు ఫిలిష్తీయులతో యుద్ధము చేశాడు మరియు వారి అబద్ధ దేవతయైన, దాగోనును ఓడించాడు. అందుకే యెషయా 21:9 బబులోను మరియు బబులోను దేవతల నాశనమును గూర్చి మాట్లాడుతుంది.

హగ్గయి 2:6-9; జకర్యా 9-12 మరియు యెహెజ్కేలు 38-39 వంటి వాక్యభాగాలు యూదుల అంత్యదినముల సాహిత్యంలో భూమండల సంబంధమైన గొప్ప యుద్ధమును గూర్చిన ప్రవచనాలను వ్యాఖ్యానించాయి, ఆ యుద్ధములో మెస్సీయ దేవుని సైన్యానికి రాజ్యాల మీద మరియు వారిని పాలిస్తున్న అపవిత్రాత్మల మీద విజయం అనుగ్రహిస్తాడు. ఈ విధముగా, మెస్సీయ దేవుని విరోధులందరినీ ఓడించి, దేవుని ప్రజలందరినీ తన మహిమకరమైన సార్వత్రిక రాజ్యంలోకి నడిపిస్తాడు.

మరోవైపు, ఈ యూదుల దృక్పథాలు విస్తృతంగా ఉన్నందున, యేసు అనుచరులు దేవుని రాజ్య విజయ ఆగమనమును భిన్నంగా భావించుట ఆరంభించారు. వారి సమకాలికుల వలెనే, క్రొత్త నిబంధన రచయితలు చరిత్ర రెండు గొప్ప యుగాలుగా విభాగించబడింది అని నమ్మారు. మరియు మెస్సీయ దేవుని యొక్క మానవ, ఆత్మీయ విరోధులను ఓడించి మరియు విమోచించబడిన దేవుని ప్రజలను "ఈ యుగము" నుండి "రానున్న యుగపు" ఆశీర్వాదములలోనికి నడిపిస్తాడని వారు నమ్మారు. అయితే ఈ యుగము నుండి రానున్న యుగముకు మధ్య జరిగే మార్పు వారి దినములలోని యూదుల నమ్మకమునకు భిన్నముగా ఉందని యేసు అనుచరులు నమ్మారు.

మొదటి స్థానంలో, అనేకమంది యూదుల వలెగాక, క్రొత్త నిబంధన రచయితలు *యేసు* వాగ్దానం చేయబడిన మెస్సీయ అనియు, ఎన్నుకొనబడిన దావీదు కుమారుడనియు, దేవుని రాజ్యానికి సార్వత్రిక విజయము తెచ్చేవాడనియు నమ్మారు. మరియు యేసును మెస్సీయగా అంగీకరించే ఈ నిబద్ధత వారు క్రొత్త నిబంధనలో వ్రాసిన ప్రతివిషయమును లోతుగా రూపొందించింది.

క్రొత్త నిబంధన ఆయనకు ఇచ్చిన రాజ బిరుదులలో యేసు యొక్క మెస్సీయత్వ రాజత్వము పట్ల ఈ భక్తిని మనం చూడవచ్చు. ఉదాహరణకు, క్రొత్త నిబంధన యేసును "క్రీస్తు" అను రాజ బిరుదుతో దాదాపు 529 సార్లు సూచిస్తుంది. *క్రిస్టోస్* అను గ్రీకు పదము పాత నిబంధన హెబ్రీ పదమైన *మెషియాఖ్* ను అనువదిస్తుంది దీని నుండియే మెస్సీయ అను పదము వస్తుంది. వాస్తవంగా, ఈ పదాలకు "అభిషిక్తుడు" అని అర్థం. పాత నిబంధన కాలంలో, ప్రవక్తలు, యాజకులు మరియు రాజులు ఇశ్రాయేలులో ప్రత్యేకంగా అభిషేకించబడిన స్థానములుగా ఉన్నాయి. కాని క్రొత్త నిబంధన నాటికి, "అభిషిక్తుడు," లేదా "మెస్సీయ," అను పదాలు రాబోవు యుగముకు నడిపించే దావీదు మహారాజు గృహమునకు పర్యాయపదములుగా ఉన్నాయి.

క్రొత్త నిబంధన గ్రంథములో యేసుకు ఆపాదించబడిన రెండవ బిరుదు "దేవుని కుమారుడు." ఈ వ్యక్తీకరణం, లేదా "కుమారుడు" లేదా "సర్వోన్నతుని కుమారుడు" వంటి కొన్ని వ్యత్యాసాలు క్రొత్త నిబంధనలో దాదాపు 118 సార్లు కనిపిస్తాయి. యేసు ఇశ్రాయేలు యొక్క సరైన రాజు అని ఈ పదాలు సూచిస్తున్నాయి. యోహాను 1:49 వినండి, అక్కడ నతనియేలు యేసుతో ఈ విధముగా చెబుతున్నాడు:

> **నీవు దేవుని కుమారుడవు, ఇశ్రాయేలు రాజువు (యోహాను 1:49).**

పేతురు యేసునందు తన విశ్వాసమును ఒప్పుకున్నప్పుడు మత్తయి 16:16లో ఇలా చెప్పాడు:

> **నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను (మత్తయి 16:16).**



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మీలినియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ వ్యక్తీకరణం యేసుకు ఇవ్వబడిన మూడవ రాజ బిరుదును పోలి ఉంది: "దావీదు కుమారుడు." దావీదు సింహాసనముకు వారసునిగా ఉండుటకు దేవుడు నియమించిన సరైన రాజుగా యేసును సూచించుటకు దీనిని మత్తయి, మార్కు మరియు లూకా సువార్తలో కనీసం 20 సార్లు ఉపయోగించారు.

ఉదాహరణకు, లూకా 1:32-33లో, గబ్రియేలను దూత తన ప్రకటనలో మరియతో ఇలా అన్నాడు:

> [యేసు] ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును; ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను (లూకా 1:32-33).

ఇక్కడ యేసును గూర్చి "సర్వోన్నతుని కుమారుడు" అను రాజ బిరుదుతో గబ్రియేలు మాట్లాడాడు. తరువాత యేసు "ఆయన తండ్రియైన దావీదు సింహాసనము మీద" కూర్చుంటాడు అని వివరించాడు. యేసు "యుగయుగములు ఏలును [మరియు] ఆయన రాజ్యము అంతములేనిదై యుండును" అని లూకా నివేదించాడు. సర్వోన్నతుడైన కుమారునిగా, యేసు రాజ్యము యొక్క ముగింపును, దేవుని రాజ్యము యొక్క అంతము-లేని విజయమును తీసుకువస్తాడు.

ఈ వాక్యభాగాలన్నీ కూడా క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో సంక్లిష్ట బోధనను సూచిస్తున్నాయి: దేవుని రాజ్యమును దాని సంపూర్ణతతో భూమిమీదికి తీసుకువచ్చే మెస్సీయ యేసు.

రెండవ స్థానంలో, వారు మరియు ఇతరులు ఆశించని రీతిలో యేసు ఈ యుగము నుండి రానున్నయుగములోకి నడిపిస్తాడని ఆరంభ అనుచరులు నమ్మారు.

మత్తయి 13:31-32లో దేవుని రాజ్యమును గూర్చిన అంచనాలలోని ఈ మార్పును యేసు ఎలా బయలుపరచాడో చూడండి.

> ఆయన [జనసంద్రముతో] ఇలా చెప్పాడు ... "పరలోకరాజ్యము, ఒకడు తీసికొని తన పొలములో విత్తిన ఆవగింజను పోలియున్నది. అది విత్తనములన్నిటిలో చిన్నదేగాని పెరిగినప్పుడు కూర మొక్కలన్నిటిలో పెద్దదై ఆకాశపక్షులు వచ్చి దాని కొమ్మలయందు నివసించునంత చెట్టగును" (మత్తయి 13:31-32).

ఈ ఉపమానములో, దేవుని విజయవంతమైన రాజ్యము "ఆవగింజను పోలినదిగా" చిన్నదిగా ఆరంభమౌతుంది, కొంతకాలములో పెరుగుతుంది, *తరువాత* ముగింపుకు చేరుతుంది.

రానున్న దేవుని మెస్సీయత్వ రాజ్యము మీద యేసు యొక్క దృక్పథాలను ఆధునిక వేదాంతపండితులు "ఆవిష్కృత అంత్యకాల శాస్త్రము" అని పిలుస్తారు. మెస్సీయ కార్యము ఇప్పటికే భూమిమీద బయలుపరచబడుతుంది, కాని *తుది* విజయము రాబోవుతుంది అని ఈ పదసమూహము సూచిస్తుంది. దీనిని గూర్చి "వచ్చింది, కాని రాలేదు" అని కూడా చెబుతారు. మరోమాటలో చెప్పాలంటే, దేవుని రాజ్య విజయము *వచ్చింది,* కాని సంపూర్ణంగా *రాలేదు.* రాబోయే దేవుని రాజ్య విజయమును గూర్చిన ఈ దృక్పథము క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములోని అనేకమైన అంతర్దృష్టులను అందిస్తుంది.

> యేసు దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించినప్పుడు ఎదురయ్యే ఒక పెద్ద ప్రశ్న ఏమిటంటే, ఇది ప్రస్తుత సత్యమైయున్నదా? ఇది ఆయన మాటలలో మరియు కార్యాలలో వచ్చిందా, లేదా ఇది భవిష్యత్తుకు సంబంధించినదా? మంచిది, "ఆవిష్కృత దేవుని రాజ్యము" గూర్చి పండితులు మాట్లాడతారు. "ఆవిష్కృతము" అనగా అది ప్రస్తుతము ఉంది మరియు భవిష్యత్తులో వస్తుంది. యేసు రాజ్యమును ప్రకటించాడు. రాజ్యము ఆయన మాటలు మరియు కార్యముల ద్వారా వచ్చింది, ప్రత్యేకముగా సిలువలో ఆయన మరణము మరియు పునరుత్థానము ద్వారా వచ్చింది. కాబట్టి, రాజ్యము ఆవిష్కృతమైంది, కాని ముగింపుకు రాలేదు. అది సంపూర్ణంగా ముగింపులోకి వచ్చినప్పుడు, అది భూలోకములోకి సంపూర్ణంగా వస్తుంది, మనం మహిమ శరీరాలు పొందుతాము, దేవునితో నిత్య సహవాసములోకి ప్రవేశిస్తాము. కాబట్టి, మనము రాజ్య ఆవిష్కృత కాలము మరియు దాని ముగింపు కాలముకు మధ్య జీవిస్తున్నాము. మనమింకను ఈ శరీరములలోనే జీవిస్తున్నాము; మనమింకను ఈ పతనమైన ప్రపంచములోనే జీవిస్తున్నాము, అయినప్పటికీ రాజ్యము వచ్చింది ఎందుకంటే క్రీస్తు తండ్రి కుడిపార్శ్వము యొద్ద యేలుచున్నాడు. ఆయన మన హృదయాలలో కూడా ఏలుచున్నాడు. రాజ్యము వచ్చింది గనుక, ఇది "మన మధ్యలో ఉంది," కాని ఇది "భవిష్యత్తులో రాబోవుచున్నది". ఇది ఒక విధంగా "ఇంకా రాలేదు."
>
> — డా. మార్క్ ఎల్. స్ట్రాస్

మొత్తం మీద, దేవుని రాజ్య ఆగమనము మూడింతల విజయముతో వస్తుందను క్రొత్త నిబంధన దృక్పథాన్ని తెలుసుకొనుటకు ఇది సహాయపడుతుంది. మొదటిగా, ఆవిష్కృతములో, దేవుడు రాజ్య విజయమును యేసు యొక్క జీవితము, మరణము, పునరుత్థానము మరియు ఆరోహణము ద్వారా మరియు ఆయన యొక్క మొదటి శతాబ్దపు అపొస్తలులు మరియు ప్రవక్తల యొక్క ఆధారిత పరిచర్యల ద్వారా ఆరంభించాడు. అటు తరువాత, కొనసాగింపులో, యేసు పరలోకములో ఆయన సింహాసము మీద నుండి దేవుని రాజ్య విజయమును కొనసాగించాడు. మరియు సంఘ చరిత్రయంతటి ద్వారా యేసు ఆయన రాజ్యమును కొనసాగిస్తాడు. మరియు చివరకు, యేసు మహిమలో తిరిగి వచ్చినప్పుడు రాజ్యమును ముగింపుకు తెస్తాడు. ఇది దేవుని రాజ్యము యొక్క తుది విజయముగా ఉంటుంది, అప్పుడు చెడు అంతయు నాశనము చేయబడుతుంది మరియు దేవుని యొక్క మహిమకరమైన రాజ్యము ప్రపంచములో నలుమూలలా వ్యాపిస్తుంది.

క్రొత్త నిబంధన రచయితలు వివిధ రకాల వేదాంతశాస్త్ర విషయాలను వివరించడానికి పూనుకొనగా, యేసు మెస్సీయత్వ కార్యము యొక్క ఈ మూడు దశలను గూర్చి ఎక్కువగా వివరించారు.

మనము చూచినట్లుగా, రాజ్య ఆగమనము మొదటి శతాబ్దములో యేసు అనుచరుల అంచనాలను మార్చివేసింది. ఇప్పుడు, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో దేవుని రాజ్యము యొక్క మూడింతల విజయముకు ఉన్న ప్రాముఖ్యమైన స్థానమును పరిశీలన చేద్దాము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## మూడు దశల విజయము

దేవుని రాజ్యము యొక్క విజయము యేసు మెస్సీయత్వ కార్యము యొక్క ఆవిష్కృతము, కొనసాగింపు మరియు ముగింపులో వస్తుంది అను వాస్తవము ఆదిమ సంఘములో అనేక ప్రశ్నలను లేవనేత్తింది. యేసు దేనిని నెరవేర్చాడు? ఆయన సంఘ చరిత్రలో ఏమి నెరవేర్చుతాడు? ఆయన తిరిగి వచ్చినప్పుడు ఏమి చేస్తాడు? మొదటి శతాబ్దములో ఈ విధమైన ప్రశ్నలు చాలా ప్రాముఖ్యమైనవి, గనుక అవి క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును లోతుగా ప్రభావితం చేశాయి. దేవుని శత్రువుల ఓటమి మరియు దేవుని ప్రజల విమోచన క్రీస్తు యొక్క మొదటి ఆగమనములోనే ప్రారంభమైందనే సత్యమును క్రొత్త నిబంధన రచయితలు తెలుసుకున్నారు. ఈ సంఘటనలు సంఘ చరిత్రయంతటా కొనసాగుతాయి, మరియు క్రీస్తు యొక్క రెండవ రాకడలో ముగింపుకు వస్తాయి.

ఈ మూడింతల విజయము క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును రూపొందించిన కొన్ని మార్గాలను చూచుటకు మాత్రమే సమయము అనుకూలిస్తుంది, కానీ రెండు దిశలలో చూచుట ఉపయోగకరముగా ఉంటుంది. మొదటిగా, రాజ్యము యొక్క మూడు దశలలో దేవుని శత్రువుల ఓటమిని క్రొత్త నిబంధన ఏ విధముగా వివరిస్తుందో మనము చూద్దాము. తరువాత, దేవుని ప్రజల విమోచనను గూర్చిన క్రొత్త నిబంధన బోధనను మూడు దశలలో పరిశీలిద్దాము. దేవుని శత్రువుల ఓటమిని గూర్చి మొదటిగా చూద్దాము రండి.

### ఓటమి

దేవునికి విరోధముగా ఉన్న మానవ మరియు ఆత్మీయ విరోధులను మెస్సీయ ఓడిస్తాడని, విశ్వసించని యూదులు నమ్మారు. క్రొత్త నిబంధన రచయితలు కూడా దీనిని నమ్మారు. అయితే యేసు తన రాజ్యంలోని ప్రతి దశకు అనుగుణంగా దీనిని చేస్తాడని కూడా వారు అర్థం చేసుకున్నారు.

రాజ్య ఆవిష్కృతములో యేసు యొక్క ప్రణాళిక రెండు భాగములుగా ఉందని క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము ఉద్ఘాటిస్తుంది. ఒకవైపు, దేవుని యొక్క ఉగ్రతను ఆత్మీయ విరోధుల మీదకి పంపించాడు. ఆయన పరిచర్య అంతటా, యేసు దురాత్మలను తమ స్థానముల నుండి తరిమికొట్టుట ద్వారా వాటిని శక్తిహీనులను చేశాడు. అయితే మరోప్రక్క, దేవుని యొక్క మానవ విరోధుల మీద దేవుడు దయ చూపించాడు. ఖచ్చితంగా చెప్పాలంటే, ప్రజల యెడల క్రీస్తుకు ఉన్న దయ అనేక ఆశీర్వాదములను కలిగించింది, కాని వాటి యొక్క మానవ సేవకులను దోచుకొనుట ద్వారా దురాత్మల ఓటమిని కూడా కొనసాగించింది.

మత్తయి 12:28-29లో, యేసు ఈ విధముగా చెప్పినప్పుడు స్వయంగా ఈ పద్ధతిని ఆయన వివరించాడు:

> దేవుని ఆత్మవలన నేను దయ్యములను వెళ్లగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది. ఒకడు మొదట బలవంతుని బంధింపని యెడల యేలాగు ఆ బలవంతుని యింటిలో చొచ్చి అతని సామగ్రి దోచుకొనగలడు? అట్లు బంధించినయెడల వాని యిల్లు దోచుకొనును (మత్తయి 12:28-29).



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు వచ్చి దయ్యములను బంధించాడు, లేదా “వాని యిల్లు దోచుకొనుటకు” “బలవంతుని బంధించాడు.” మరొకమాటలో, యేసు దయ్యములను వెళ్లగొట్టి, దయ్యముల స్వాధీనములో ఉన్నవారిని విడిపించాడు.

యోహాను 12:31-32 వంటి చోట్ల కూడా ఈ రెండింతల ప్రణాళికను మనం చూడవచ్చు, అక్కడ యేసు ఇలా సెలవిచ్చాడు:

> ఇప్పుడు ఈ లోకమునకు తీర్పు జరుగుచున్నది, ఇప్పుడు ఈ లోకాధికారి బయటకు త్రోసివేయబడును; నేను భూమిమీదనుండి పైకెత్తబడినయెడల అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందునని చెప్పెను (యోహాను 12:31-32).

మరోసారి, రాజ్య ఆవిష్కృతములో, యేసు దురాత్మల మీద లేదా “ఈ లోకాధికారియైన” సాతాను మీద సూటిగా దాడిచేశాడు. ఆయన వానిని బయటకు వెళ్లగొట్టి శక్తిహీనుని చేశాడు. అయితే సాతాను మీద ఈ దౌర్జన్యముతో పాటుగా, యేసు మానవాళికి రక్షణ అనుగ్రహించాడు.

> *క్రిస్టస్ విక్టర్*, విజయవంతుడైన క్రీస్తు అను దృక్పథము, క్రీస్తు మన పాపముల కొరకు ప్రాయశ్చిత్తముగా మరణించాడు అను ఆలోచనతో ఎలా సంబంధం కలిగియుంది? అని చాలామంది ఆశ్చర్యపోతారు ... యోహాను సువార్తలో, అరణ్యములో మోషే సర్పమును పైకెత్తినట్లు, మనుష్యకుమారుడు పైకెత్తబడవలెనని మూడవసారి యేసు మాట్లాడినప్పుడు — “ఇప్పుడు ఈ లోకాధికారి పడగొట్టబడతాడు” అను వాక్యముతో ఆ పైకెత్తబడుటను ప్రత్యేకంగా ఆయన అనుసంధానం చేస్తున్నాడు — ఇది యోహాను 12లో ఉంది. కాబట్టి, యేసు శపించబడిన ఆ సర్పము యొక్క స్థానమును తీసుకున్నాడు, మరణమును లోపలనుండి నాశనము చేయడానికి ఆయన మరణించాడు. కాబట్టి, *క్రిస్టస్ విక్టర్* గా ఆయన చేసిన మొదటి పని ఏమిటంటే సిలువ మీద పైకెత్తబడుట ద్వారా మరణాన్ని లోపలనుండి నాశనము చేయుట.

— రెవ. మైఖేల్ గ్లోడో

దేవుని ఆత్మీయ విరోధుల యొక్క ఓటమి క్రీస్తు యొక్క ఆవిష్కృత కార్యముకు చాలా ప్రాముఖ్యమైనది గనుక హెబ్రీ 2:14-15 వంటి వాక్యభాగాలలో, క్రొత్త నిబంధన రచయితలు ఈ రెండుభాగాలు కలిగిన ప్రణాళిక ప్రకారంగా సిలువపై క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్త మరణమును గూర్చి వ్రాశారు. ఆయన మరణము ద్వారా, మానవుల మీద సాతాను కలిగిన అధికారమును యేసు కొట్టివేశాడు అని వారు స్పష్టం చేశారు. మరియు మానవాళి పాపముల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుట ద్వారా, పాపము మరియు మరణముకు బానిసలుగా ఉన్న ప్రజలను యేసు విడిపించాడు.

ఈ ఆలోచనలు కొలస్సయులకు 2:15లో స్పష్టంగా కనిపిస్తాయి, అక్కడ అపొస్తలుడైన పౌలు ఇలా వ్రాశాడు:



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, [క్రీస్తు] సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను (కొలస్సయులకు 2:15).

యేసు సిలువ మీద మరణించుట ద్వారా తన ప్రజలను పాప బానిసత్వం నుండి విడిపించినప్పుడు, దయ్యపు శక్తులు మరియు అధికారులు తమ ప్రాముఖ్యమైన స్థానములను కోల్పోయారు.

ఈ వెలుగులో, ఎఫెసీయులకు 4:8లో, క్రీస్తు పునరుత్థానము మరియు ఆరోహణము సాతాను యొక్క దాసులను చెరగా పట్టుకొనిపోయినట్లు వర్ణించుటలో ఆశ్చర్యం లేదు:

> అందుచేత ఆయన ఆరోహణమైనప్పుడు, చెరను చెరగా పట్టుకొనిపోయి మనష్యులకు ఈవులను అనుగ్రహించెనని చెప్పబడియున్నది (ఎఫెసీయులకు. 4:8).

ఈ వాక్యభాగము సూచించునట్లుగా, స్త్రీలు మరియు పురుషులు క్రీస్తునందు విశ్వాసముంచినప్పుడు, క్రీస్తు వారిని సాతాను రాజ్యము నుండి తీసుకున్నట్లుగా ఇక్కడ కనిపిస్తుంది.

దేవుని యొక్క ఆత్మీయ విరోధులను ఓడించు ఈ ప్రణాళిక అపొస్తలుల కార్యములలో క్రీస్తు యొక్క అపొస్తలుల ఆరంభ పరిచర్యలో కూడా కనిపిస్తుంది. యేసు మాదిరిని అనుసరించి, అన్యదేశాలలో అపొస్తలులు సువార్త ప్రకటించినప్పుడు తరచూ దయ్యాలను వెళ్లగొట్టారు మరియు అనేకమైన మానవ దాసులలో ఉండిన సాతానును వారు వెళ్లగొట్టారు.

నిరాశ్చర్యంగా, సంఘ చరిత్రయంతటిలో క్రీస్తు రాజ్యము కొనసాగించబడుటను మనం పరిశీలించినప్పుడు, క్రీస్తు అనుచరులు ఆవిష్కృతములో యేసు ఉపయోగించిన ప్రణాళికను అనుసరించుటను మనం చూస్తాము. దేవుని యొక్క మానవ విరోధుల మీద విజయము సాధించే విషయం కంటే దేవుని మార్గములను వ్యతిరేకించే దురాత్మల మీద మనం దృష్టిపెట్టాలి.

చాలామంది ఆధునిక క్రైస్తవులు దీనిని గ్రహించే విషయంలో విఫలమైననూ, యేసు యొక్క సంఘము ప్రజలతో పోరాడుటలేదు గాని, సాతానుతోను మరియు ఇతర దురాత్మలతోనూ పోరాడుతుందని క్రొత్త నిబంధన రాజ్య వేదాంతశాస్త్రము తరచూ మనకు జ్ఞాపకం చేస్తుంది. మరియు దేవుని యొక్క ఈ ఆత్మీయ విరోధులతో పోరాడటం అనేది మన బాధ్యతయైయుంది.

ఇందుమూలముగా, ఎఫెసీయులకు 6:11-12 వంటి వాక్యభాగాలలో, క్రొత్త నిబంధన గ్రంథము మన బాధలను మరియు మన కష్టాలను దురాత్మలతో విభేదాలుగా వివరిస్తుంది. అక్కడ మనము ఈ విధముగా చదువుతాము:

> మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగకవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదుగాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము (ఎఫెసీయులకు 6:11-12).



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ఆధునిక క్రైస్తవులు తమ జీవిత పోరాటాలను కేవలం తోటి మానవులతో విభేదాలుగా భావిస్తారు. అయితే ఇక్కడ సంఘము ఎదుర్కొనుచున్న పోరాటములు "దయ్యము," "ప్రధానులు," "అధికారులు," అంధకారసంబంధులగు లోక నాథులతో" మరియు "ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతో" జరుగుచున్నవి. మరియు దేవుడిచ్చు సర్వాంగకవచమును ధరించుకొనుట ద్వారా దేవుని రాజ్యమును వ్యతిరేకించే దురాత్మలను మనము బలహీనపరచగలుగుతాము.

క్రైస్తవ చరిత్ర అంతటా, ఆత్మీయ పోరాటము అనునది క్రీస్తు రాజ్యములో ఒక కోణముగా ఉందని నొక్కి చెప్పుటలో ఈ వాక్యభాగం అసాధారణమైనది కాదు. సాతాను మరియు ఇతర దురాత్మలతో మనం అనుభవించే నిరంతర సంఘర్షణను ఎఫెసీయులకు 4:27; 1 తిమోతి 3:7; 2 తిమోతి 2:26; యాకోబు 4:7; 1 పేతురు 5:8; 1 యోహాను 3:8; మరియు యూదా 9 వంటి ఇతర అనేక వాక్యభాగాలలో కూడా మనం చూస్తాము. అయితే అదే సమయములో, 2 కొరింథీయులకు 5:20లో మనం చదివినట్లుగా, మనం కూడా దేవుని దయను ఆయన యొక్క మానవ విరోధుల పట్ల చూపించాలి.

> కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము (2 కొరింథీయులకు 5:20).

పౌలు మాదిరిని అనుసరిస్తూ, "క్రీస్తు రాయబారులముగా," దేవుని రాజ్య ప్రతినిధులముగా, దేవునికి మరియు ఆయన మానవ విరోధులకు మధ్య సమాధానమును వెదకుటచేత దేవుని యొక్క *ఆత్మీయ* విరోధులను ఓడించుట మనం కొనసాగిస్తాము.

క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము కూడా దేవుని విరోధుల ఓటమిని క్రీస్తు రాజ్యం యొక్క సంపూర్ణతతో ముడిపెడుతుంది. ఏదేమైనా, ముగింపులో యేసు యొక్క ప్రణాళికలో నాటకీయమైన మార్పు సంభవిస్తుందని గమనించుట ఎంతైనా ప్రాముఖ్యం. క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, ఆయన ఇక మీదట దేవుని యొక్క మానవ విరోధులకు దయను కనుపరచడు. బదులుగా, దేవుని యొక్క ఆత్మీయ మరియు మానవ విరోధులను సంపూర్ణముగా ఓడించుటకు, వారిని భూమిమీద నుండి నిర్మూలము చేయుటకు మరియు శాశ్వత తీర్పులోకి నడిపించుటకు క్రీస్తు నాయకత్వం వహిస్తాడు.

ప్రకటన 19:13-15 దేవుని మానవ విరోధుల ఓటమిని ఏ విధముగా వివరిస్తుందో వినండి:

> దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియున్నది. పరలోకమందున్న సేనలు ... ఆయనను వెంబడించుచుండిరి. జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలు వెడలుచున్నది (ప్రకటన 19:13-15).

అదే విధంగా, ప్రకటన 20:10 క్రీస్తు యొక్క మహిమాన్వితమైన రాకడను దురాత్మలకు మరియు సాతానుకు వ్యతిరేకముగా తుది తీర్పు ఇచ్చే సమయముగా వర్ణిస్తుంది:

> వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు (ప్రకటన 20:10).



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

వాస్తవానికి, ఈ విషయాలను మనం క్లుప్తంగా సంగ్రహించాము: అయితే రాజ్యము యొక్క విజయమును గూర్చిన ఈ కోణమును పదే పదే స్పష్టం చేయుట ఆవశ్యకమని క్రొత్త నిబంధన రచయితలు భావించినట్లుగా ఈ ఉదాహరణల ద్వారా మనం చూడవచ్చు. వారు రాజ్యము యొక్క ఆవిష్కృతము మరియు కొనసాగింపు రెండింటిలోనూ దురాత్మల మీద దౌర్జన్యమును గూర్చి నొక్కి చెప్పారు మరియు దేవుని యొక్క మానవ విరోధుల మీద దయ చూపించుటను గూర్చి ఉద్ఘాటించారు. అయితే, తుదకు, క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, మానవ మరియు ఆత్మీయ విరోధులిద్దరూ కూడా దేవుని తీర్పులోకి తీసుకురాబడతారు అని కూడా వారు సూచించారు. దేవుని విరోధుల ఓటమి క్రొత్త నిబంధన రాజ్య వేదాంతశాస్త్రములో ప్రధాన భాగమని ఈ ఉద్ఘాటనలు ధృవీకరించుచున్నాయి.

> రాజ్యము ఆరంభమైనది, అది ఇక్కడ ఉంది, కాని అది దాని మార్గంలోనే ఉంది, ముగింపు వరకు అది కొనసాగుతూ ఉంటుంది. కాబట్టి, ఏ విధముగా యేసు ఆయన శత్రువుల మీద విజయం పొందాడు అనేది మన ప్రశ్న? మంచిది, మొదటిగా, అత్యంత ప్రాముఖ్యమైన విజయం సిలువలోనే జరిగింది గనుక ఆయన సాతానును ఓడించాడు ... ఆ కోణంలో, క్లిష్టమైన పోరాటము జరిగింది మరియు ఆయన గెలచాడు. అందువలనే, ఉదాహరణకు, ప్రకటన12లో, సహోదరులను నిందించిన వానికి పరిశుద్ధులు స్పందించారు, గొర్రెపిల్ల రక్తము ద్వారా వానిని ఓడించారు. వారు సాతానును ఓడించారు అను మాట — ప్రకటన 12లో అలంకార రూపకముగా ఉపయోగించబడింది — వారు గొర్రెపిల్ల రక్తము ద్వారా వానిని ఓడించారు. కాబట్టి, ఆ పోరాటము ఇప్పటికే గెలువబడింది. అయితే, రెండవ ప్రపంచ యుద్ధములో హిట్లర్ మాదిరిగానే, యుద్ధము ముగిసినదని అతడు గ్రహించినప్పుడు, అతడు వెనుదిరుగలేదు. సమయము చాలా తక్కువగా ఉన్నదని అతడు గ్రహించినందున ఆగ్రహముతో నిండిపోయాడు. సాతానును గూర్చి కూడా అదే చెప్పబడింది. కాబట్టి, సాతనుడు ఇప్పుడు మరింత క్రూరముగా ఉన్నాడు, మరియు సువార్త వ్యాపిస్తున్న ప్రతిసారి, అనేకులు మారుతున్నారు, ప్రతియొక్కరి జీవితములోను, స్థానిక సంఘములోను, ప్రతి విధమైన ఉపసంస్కృతిలోనూ నీతి అనేది స్థాపించబడుతుంది, ఇది ఇప్పటికే సాతాను మరియు చీకటిని ప్రేమించే వారి యొక్క ఓటమిని చూపిస్తుంది. ఈ లోక రాజ్యము దేవుని మరియు ఆయన క్రీస్తు రాజ్యములుగా మారినప్పుడు ఆయన నిరంతరం ఏలుబడి చేస్తాడు అనునది అంతిమ విజయము వైపుకు తుది మలుపైయున్నది ... దీని అర్థం ఏమిటంటే విక్షేపమార్గముకు స్థానం ఇవ్వబడింది కాబట్టి, దీనిని ఫిలిప్పీయులకు 2 ఇలా చెబుతుంది, ప్రతివాని మోకాలును యేసునామమున వంగుతుంది, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొంటుంది, మరియు ప్రాథమిక విజయం సాధించబడింది. అది ఇప్పటికీ కొన్ని విషయాల్లో పని చేయాల్సి ఉంది. ఆత్మ శక్తి ద్వారా సంతోషంగా మోకాళ్లు వంచిన వారి జీవితాల్లో ఇది పని చేస్తుంది. అయితే అంత్య దినమున ప్రతివారి మోకాలు వంగుతుది.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

— డా. డి. ఎ. కార్సన్

దేవుని రాజ్య విజయము యొక్క మూడు దశలు దేవుని శత్రువుల ఓటమిని ఎలా కలిగియున్నాయో ఇప్పటివరకు మనం చూశాము, గనుక క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో దేవుని ప్రజల విమోచన అను అంశము కూడా ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తుంది అను విషయమును చూచుటకు ఇప్పుడు సిద్ధంగా ఉన్నాము.

## విమోచన

అనేకమంది పాఠకులకు రాజ్య ఆవిష్కృతమును గూర్చిన ఏదైనా ఒక కోణము ఉంది అంటే, అది దేవుని ప్రజలను రాజ్య ఆశీర్వాదములలోకి నడిపించుటయైయున్నది. ఉదాహరణకు, సువార్తలు యేసు చేసిన అద్భుతముల మీద దృష్టిపెట్టడానికిగల ఒక ముఖ్య కారణం ఏమిటంటే ఈ అద్భుతాలు యేసు భూలోకముకు తెచ్చిన రాజ్యము యొక్క ఆశీర్వాదములను సూచిస్తున్నాయి. యేసు అద్భుతాలు అనేవి దేవుని ప్రజలు రానున్న యుగములో నిరంతరం ఆనందించే ఆశీర్వాదములకు తాత్కాలికమైన ఛాయలుగా ఉన్నాయి.

అంతేకాక, బీదలు, అవసరతలో ఉన్నవారు, మరియు ఇతరులవల్ల బాధపడేవారికి సమాజంలో న్యాయం జరగాలనే విషయం మీద యేసు యొక్క ఆసక్తి కూడా ప్రాముఖ్యమైన రాజ్య ఆశీర్వాదములను సూచిస్తుంది. యేసు, ఆయన అపొస్తలులు మరియు ప్రవక్తల యొక్క అద్భుతాలు మరియు సమాజములో న్యాయం జరగాలనే వారి ఆసక్తి అసాధారణమైన ఆశీర్వాదములుగా ఉన్నాయి. అయితే దేవుని రాజ్య ఆవిష్కృతములోని గొప్ప ఆశీర్వాదము క్రీస్తునందు విశ్వాసముంచినవారికి ఆయన అనుగ్రహించు నిత్యరక్షణయైయున్నది.

ఇందుమూలముగానే కొలస్సయ్యులకు 1:13-14లో క్రీస్తులో రక్షణ పొందుకొనుట అంటే ఒక రాజ్యము నుండి విడుదల పొంది మరో రాజ్యములోకి చేరుట అని పౌలు వర్ణించాడు.

> **ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది (కొలస్సయులకు 1:13-14).**

విడుదల పొంది రాజ్య ఆశీర్వాదములు పొందుకొనుట అను అంశము క్రొత్త నిబంధన పరిశుద్ధాత్ముని కార్యమును గూర్చి ఎందుకు ఉద్ఘాటిస్తుందో అర్థం చేసుకొనుటకు సహాయపడుతుంది. అపొస్తలుల యొక్క పరిచర్య కాలము ముగిసేసరికి, క్రీస్తు అనుచరులపై పరిశుద్ధాత్మ కుమ్మరింపు అనునది రానున్న యుగము యొక్క ఆశీర్వాదముగా ఉంది, ఇది ప్రతి విశ్వాసికి అనుగ్రహించబడింది. 2 కొరింథీయులకు 1:21-22లో మనము ఇలా చదువుతాము:

> **మమ్మును అభిషేకించినవాడు దేవుడే. ఆయన మనకు ముద్రవేసి, మన హృదయములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించియున్నాడు (2 కొరింథీయులకు 1:21-22).**

ఈ వాక్యభాగము ఎఫెసీయులకు 1:14కు సమాంతరంగా ఉంది. పరిశుద్ధాత్ముడు "మన మీద క్రీస్తు ముద్రగా" ఉన్నాడు అని ఈ రెండు వాక్యభాగాలు సూచిస్తున్నాయి. ఆయన "మనకు సంచకరువును అనుగ్రహించియున్నాడు." మరొకమాటలో, నేడు మన జీవితములో పరిశుద్ధాత్ముడు, దేవుని శక్తి, క్రీస్తు మహిమలో తిరిగి వచ్చినప్పుడు ఆయన అనుచరులు పొందుకొనే గొప్ప వారసత్వములో మొదటి వంతుగా ఇవ్వబడెను.

క్రీస్తు రాజ్యము కొనసాగింపు కాలములో దేవుని ప్రజల విడుదలను గూర్చి కూడా క్రొత్త నిబంధన మాట్లాడుతుంది. సంఘ జీవితములో, క్రీస్తు యొక్క అనుచరులు *అప్పటికే* రాజ్య ఆశీర్వాదములను ఏ విధముగా పొందుకున్నారో జ్ఞాపకము చేసుకొనునట్లు క్రొత్త నిబంధన రచయితలు వారిని పురికొల్పారు. దేవుడు మన పాపముల తీర్పునుండి మాత్రమే మనలను రక్షించలేదుగాని, దేవుడు తన సంఘముకు పరిశుద్ధాత్మ వరమును కూడా ఇచ్చాడు అని క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము నొక్కి చెబుతుంది. ఉదాహరణకు, 1 కొరింథీయులకు 4:20ను వినండి:

> **దేవుని రాజ్యము మాటలతో కాదు శక్తితోనేయున్నది (1 కొరింథీయులకు 4:20).**

ఇతర అనేక వాక్యభాగాలలో వలెనే ఇక్కడ కూడా, పౌలు మనస్సులో ఉన్న "శక్తి" పరిశుద్ధాత్మ శక్తిగా వర్ణించబడింది.

అనుదినం మనము అనుభవించుచున్న దేవుని ఆశీర్వాదములలో దేవుని ఆత్మ అనునది ఒక అద్భుతమైన వాస్తవికతగా ఉంది. ఆయన మనలను పవిత్రులనుగా చేస్తాడు, మన జీవితాలలో ఆయన ఫలమును కలిగిస్తాడు, ఆనందంతో నింపుతాడు, మన శత్రువులకు విరోధముగా తన శక్తితో మనలను బలపరుస్తాడు, నేడు సంఘములోని అనేక శాఖలు విశ్వాసి జీవితములో పరిశుద్ధాత్ముని పాత్రను ఉద్ఘాటించనప్పటికీ కూడా, క్రీస్తు రాజ్యము కొనసాగించబడుచున్న కాలములో ఆయన మనకు గొప్ప ఆశీర్వాదముగా ఉన్నాడు.

ఆయన రాజ్యము యొక్క కొనసాగింపు కాలములో జీవించుచున్న క్రీస్తు అనుచరులు, రానున్న రాజ్యములో మరిన్ని గొప్ప ఆశీర్వాదముల కొరకు నిరీక్షణగలవారై ఉండాలని క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము ప్రోత్సహిస్తుంది.

క్రీస్తు అనుచరులు రానున్న ఆశీర్వాదముల కొరకు నమ్మకముగా ఉండాలని హెబ్రీయులకు 12:28 చెబుతుంది:

> **అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము (హెబ్రీయులకు 12:28).**

మరియు యాకోబు 2:5లో మనము ఇలా చదువుతాము:

> **ఈ లోక విషయములో దరిద్రులైనవారిని విశ్వాసమందు భాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానముచేసిన రాజ్యమునకు వారసులుగాను ఉండుటకు దేవుడేర్పరచుకొనలేదా?(యాకోబు 2:5).**

రాజ్యమును పొందుకొనేది ధనవంతులు కాదు గనుక ధనవంతుల యెడల పక్షపాతము చూపించుట మానివేయుమని యాకోబు సంఘముకు పిలుపునిచ్చాడు. బదులుగా, "విశ్వాసమందు భాగ్యవంతులుగా" ఉన్నవారు మరియు "తన్ను ప్రేమించువారు" "వాగ్దానము చేసిన రాజ్యముకు వారసులౌతారు."

యేసు రాజ్యమును ఆవిష్కరించినప్పుడు తన ప్రజలకు రాజ్య ఆశీర్వాదములను ఇచ్చాడు. మరియు ఆయన రాజ్య ఆశీర్వాదములు చరిత్రయంతటా సంఘ జీవితములో కొనసాగించబడ్డాయి. అయితే రాజ్యము సంపూర్ణముగా వచ్చే వరకు దేవుని ప్రజలు సంపూర్ణంగా దేవుని రాజ్య ఆశీర్వాదములు పొందుకోలేరు అని లేఖనము బోధిస్తుంది. ముగింపులో, వాగ్దానము చేయబడిన రాజ్య ఆశీర్వాదములన్నిటినీ దేవుని ప్రజలు సంపూర్ణంగా పొందుకుంటారు. ప్రకటన 11:15లో మనము ఈ విధంగా చదువుతాము:

> ఈ లోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యము నాయెను; ఆయన యుగయుగముల వరకు ఏలును (ప్రకటన 11:15).

క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, లోక రాజ్యము పరిపూర్ణంగా దేవుని రాజ్యముగా మారిపోతుంది.

మరియు ప్రకటన 5:9-10 వినండి, అక్కడ పరలోక జీవులు క్రీస్తును స్తుతిస్తూ ఈ విధంగా పాడుతున్నారు:

> నీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి; గనుక వారు భూలోకమందు ఏలుదురు (ప్రకటన 5:9-10).

ముగింపులో, దేవుని ప్రజలు "యాజకుల రాజ్యముగా" ఉంటారు, మరియు "భూలోకమందు ఏలుదురు."

> యేసు మరలా వచ్చి అంతిమ విజయమును పొందుతాడు అను విషయాలను మనం ఆలోచించినప్పుడు ఫ్రెంచివారు *ఫోర్స్ మెజురే*, నిలువరించుకోలేని శక్తి అని పిలిచే భావంలో యేసు మామూలు విధానంలో తన శత్రువులను జయించే విషయమును గూర్చి మనం ఆలోచించాలని అనుకోము. ప్రకటన గ్రంథములో ఇది యేసు నోటిలో నుండి వచ్చే ఖడ్గమును గూర్చి మాట్లాడుతుంది, మరియు ఖచ్చితముగా అది వాక్యమనే ఖడ్గము, న్యాయమనే ఖడ్గమైయున్నది, మరియు అంతిమ తీర్పు అనునది అన్నిటి కంటే ఎక్కువగా ఒక ప్రత్యక్షత అయ్యున్నది. మరియు అదే విధంగా పరిశుద్ధులకు, ప్రత్యేకముగా క్రొత్త నిబంధన నేపథ్యంలో, విమోచన అనేది ఒక ముఖ్యమైన అంశమైయున్నది. ఇదంతయు వెర్రితనము అని లోకము భావించినప్పటికీ, వారు యేసును నమ్మారు, మరొక చెంప చూపించారు, శత్రువులను ప్రేమించారు మరియు ఇటువంటి ఇతర విషయాలను ఎన్నో చేశారు.

> **కాబట్టి, తీర్పులో, సమస్తము స్పష్టపరచబడుతుంది, సమస్తము తేటపరచబడుతుంది; సత్యము వెల్లడిచేయబడుతుంది, మరియు అది పరిశుద్ధులకు సువర్తమానముగాను మరియు యేసును, ఆయన సందేశమును తిరస్కరించిన దుష్టులకు దుర్వార్త గాను ఉంటుంది.**
>
> — డా. సీన్ మెక్ డోనో

మనము చూస్తున్నట్లుగా, యేసు మెస్సీయత్వ కార్యము యొక్క ప్రతి దశలోనూ దేవుని శత్రువులు ఓడించబడతారు మరియు ఆయన ప్రజలు విడుదల పొంది రాజ్య ఆశీర్వాదములు పొందుతారను విషయము మీద క్రొత్త నిబంధన రచయితలు ఆసక్తి చూపారు. ఈ విషయాలు ఆరంభంలో ఒకదానితో ఒకటి పొంతనలేని విధముగా కనిపించినప్పటికీ, అవి ఒకదానితోనొకటి పొందిక చేయబడి క్రొత్త నిబంధనలో ఉద్ఘాటించబడ్డాయి ఎందుకంటే అవి ఒక కీలకమైన అంశమును సూచిస్తున్నాయి: క్రీస్తులో దేవుని రాజ్య విజయము యొక్క ఆగమనము.

## ముగింపు

ఈ పాఠంలో, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములో దేవుని రాజ్యము యొక్క ప్రాముఖ్యతను మనం చూశాము. క్రొత్త నిబంధన యొక్క చిన్న లేదా ఉపాంత బోధనగా కాకుండా, దేవుని రాజ్యము క్రొత్త నిబంధన రచయితల యొక్క బోధనలలో కేంద్రభాగముగా ఉన్నది. రాజ్య సువార్త విషయంలో ఇదెంత వాస్తవమో మనం అన్వేషించాము. మరియు క్రీస్తు యొక్క రాజ్య ఆగమనము, కొనసాగింపు మరియు ముగింపు మీద క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము ఏ విధముగా దృష్టిపెట్టిందో మనం చూశాము.

మనము చూచినట్లుగా, క్రొత్త నిబంధన విశ్వాసము సంపూర్ణంగా దేవుని రాజ్యమును గూర్చినది అని చెప్పుట అతిశయోక్తి కాదు. క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము దేవుని రాజ్య విజయ సువార్తను మరియు ఈ విజయము క్రీస్తు రాజ్యము యొక్క మూడు దశల్లో ఏ విధముగా వచ్చింది, వస్తుంది మరియు రాబోతుంది అను విషయాలను నొక్కి చెబుతుంది. ఈ ప్రాథమిక రాజ్య అంశాలు క్రొత్త నిబంధనలో కొన్ని అతి ప్రాముఖ్యమైన అంశాలను సూచిస్తున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకొనుట క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము మీద మన అవగాహనను మెరుగుపరుస్తుంది. మరియు క్రొత్త నిబంధన బోధనలలో నూతన ప్రాముఖ్యతను మనం కనుగొంటాము. నిస్సందేహంగా, క్రీస్తులో దేవుని రాజ్యము అను అంశము క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రములోని ప్రతి కోణమును సూచిస్తుంది.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మీలినియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.